క్లుప్తంగా

నేడు వరలక్ష్మిదేవి వ్రతం

రామాపురం : పవిత్ర శ్రావణ మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజున హిందు మహిళలు వరలక్ష్మి దేవి వ్రతాన్ని ఎంతో భక్తి శ్రద్ధలతో ఆచరిస్తారు. ఈ మాసంలో నాలుగు శుక్రవారాలు ఈ వరలక్ష్మి వ్రతాన్ని ఆచరిస్తారు. కానీ రెండవ శుక్రవారం చాలా విశిష్టగా ఈ వ్రతాన్ని చేసుకుంటారు. మండలంలోని అన్ని గ్రామాలలో పూజలు, తమ తమ ఇళ్లలో ఈ వ్రతం కోసం అరటి పిలకలు, రకరకాల పండ్లు, కొబ్బరికాయలు విశేషంగా పూలు అభిషేకాలు, ప్రసాద నైవేద్యాలు, కలశాలు, గౌరీ దేవిని ఏర్పాటు చేసుకొని అమ్మవారిని పూజలతో ఆహ్వానిస్తారు. పసుపు కుంకుమలతో పది కాలాలు అమ్మవారి కృప కలగాలని అష్టైశ్వర్యాలు కలగాలని అమ్మవారిని ఆరాధిస్తారు. ఇళ్లలో రంగువల్లులు వేసి అమ్మవారికి పట్టువస్త్రాలు, నగలతో అలంకరించి పూజలు చేస్తారు. అలాగే అమ్మవారి ఆలయంలో ఈ శుక్రవారం విశేషంగా పట్టువస్త్రాలతో అమ్మవార్ని అలంకరించి, కుంకుమార్చన పూజలు, లలితా సహస్రనామ అర్చనలు ఆలయ పూజారులు నిర్వహిస్తారు.

దర్గా అభివృద్ధికి విరాళం

రైల్వేకోడూరు అర్బన్: మండలంలోని కుక్కలదొడ్డి దర్గా అభివృద్ధికి వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి గురువారం నిర్వాహకులకు 50 వేలు నగదు అందించారు. రేకుల వరండా నిర్మాణానికి వినియోగించాలని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి తన వంతు సహాయం చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో బి.వద్దపూర్వమ్మ, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన అధికారులు

నందలూరు : మండల తహసీల్దార్‌గా అమర్‌నాథ్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల ముందు మండలంలో పనిచేస్తున్న మహబూబ్ బాషా కలసపాడుకు వెళ్లడంతో కడప జిల్లా, వల్లూరు తహసీల్దార్‌గా పనిచేస్తున్న అమర్నాథ్ నందలూరుకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు తమ దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

సుండుపల్లి ఎస్ఐగా ఎం.శ్రీనివాసులు

సుండుపల్లె : మండల ఎస్ఐగా ఎం శ్రీనివాసులు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈయన అనంతపురం జిల్లా పెద్దవడుగూరు పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తూ సాధారణ బదిలీలలో భాగంగా సుండుపల్లె ఎస్ఐగా వచ్చారు. ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా, నిబంధనలకు వ్యతిరేకంగా ప్రవర్తించినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

పుల్లంపేట తహసీల్దార్‌గా అరవింద కిషోర్

పుల్లంపేట : మండల తహసీల్దార్‌గా అరవింద కిషోర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో రైల్వేకోడూరులో ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తూ సాధారణ బదిలీలో భాగంగా పుల్లంపేట తహసీల్దార్‌గా వచ్చారు. ఆర్ఐ నవీన్ కుమార్ తహసీల్దార్‌కు పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మీప్రసన్న, ఆర్ఐ నవీన్ కుమార్, వీఆర్‌ఓలు మల్లి, గంగాధర్, ధనమ్మ, రాధమ్మ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రాజంపేట ఎస్ఐగా ప్రసాద్‌రెడ్డి

రాజంపేట : నియోజకవర్గ కేంద్రమైన రాజంపేట పోలీసుస్టేషన్ ఎస్ఐ లక్ష్మీప్రసాద్‌రెడ్డి గురువారం బాధ్యతలు తీసుకున్నారు. గతంలో ఇక్కడే పనిచేసి, ఎన్నికల ముందు రామాపురానికి బదిలీ అయ్యారు. మళ్లీ ఇక్కడికే బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణవాసులకు శాఖపరంగా మెరుగైన సేవలందిస్తామన్నారు. అందరి సహకారంతో శాఖపరంగా విధులు చేపట్టడం జరుగుతుందన్నారు.

పారిశుధ్య కార్మికులకు సన్మానం

చిట్వేలి : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని చిట్వేలి గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులను సన్మానించారు. గురువారం ఉదయం పంచాయతీ కార్యాలయంలో ఉప సర్పంచ్ చొడవరం ఉమామహేశ్వర్‌రెడ్డి జెండా ఎగురవేసి వందనం సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఈటమాపురంలో అల్లూరి విగ్రహ ఆవిష్కరణ



అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న జగన్ మోహన్ రాజు

పెనగలూరు : మన్యం వీరుడు, అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని గురువారం ఈటమాపురం గ్రామం రాజుపాలెంలో ఆవిష్కరించారు. జగన్‌మోహన్‌రాజు, ఈటమాపురం శంకర్ రెడ్డి, రాజుపాలెం గ్రామస్తులు విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహోన్నత శక్తిగా అల్లూరు సీతారామరాజు సాయుధ పోరాటం చేశారని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో వెంకట రమణరాజు, స్థానిక సర్పంచ్ శంకర్ రెడ్డి, ఒంటిమిట్ట మాజీ ఎంపిపి లక్ష్మీనారాయణ, సతీష్ కుమార్ రాజు, మునక్కాయలపల్లి రమణరాజు, సుబ్రమణ్యం రాజు, పి మల్లికార్జున రాజు తదితరులు పాల్గొన్నారు.

త్యాగాల వీచిక.. స్వాతంత్ర్య వేడుక



రాజంపేట, రాయచోటి, రైల్వేకోడూరు నియోజకవర్గాల పరిధిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్స్‌లో వేడుకలు వైభవంగా నిర్వహించారు. రాయచోటి కలెక్టరేట్‌లో కలెక్టర్ ఛామకురి శ్రీధర్, రాజంపేట సబ్ కలెక్టరేట్‌లో సబ్ కలెక్టర్ వైఖోమ్ నదియా దేవి జెండా ఆవిష్కరించారు. రాజంపేట వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథరెడ్డి, ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆయా శాఖల అధికారులు, పలు స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీలు వారి కార్యాలయాల వద్ద జెండా ఎగురవేశారు. పాఠశాలల్లో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో విద్యార్థుల వేషధారణలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను కొనియాడారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగుదామని తెలియజేశారు. స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందినప్పుడే అసలైన అభివృద్ధి సాకారమవుతుందన్నారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు.

– సాక్షి నెట్‌వర్క్



రాజంపేట: జెండా ఎగురవేసి, వందనం చేస్తున్న రాజంపేట సబ్‌కలెక్టర్ వైఖోమ్ నైదియాదేవి



రాజంపేట రూరల్: వైఎస్ఆర్‌సీపీ కార్యాలయం వద్ద జెండాను ఎగురవేస్తున్న ఆకేపాటి, నాయకులు



చిట్వేలి: చిన్నారులతో రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్



గాలివీడు: విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు



రాయచోటి (జగదాంబ సెంటర్) రక్తదానం చేస్తున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



చిట్వేలి: జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



రాయచోటి టౌన్: జెండా వందనం చేస్తున్న జిల్లా దేవాదాయ శాఖ అధికారి విశ్వనాథ్



లక్కిరెడ్డిపల్లె: జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి



సంబేపల్లె: ఎంపీపీ కార్యాలయంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎంపీపీ నాగశ్రీలక్ష్మి



చిన్నమండెం: ఎంపీడీఓ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ సుధామాధురి, ఎంపీడీఓలు



సిద్దవటం: జాతీయ పతాకానికి వందనం చేస్తున్న తహసీల్దారు మురాషావలి తదితరులు



చిన్నమండెం: ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంపీడీఓ దివ్య



సుండుపల్లె: 250 మీటర్ల జాతీయ జెండా ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



రాయచోటి అర్బన్: మువ్వన్నెల జెండాకు వందనం చేస్తున్న నాయకులు, కార్యకర్తలు



రైల్వేకోడూరు అర్బన్: వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద జెండా ఎగురవేసిన నాయకులు



రాజంపేట: జాతీయ జెండాను ఎగురవేస్తున్న జిల్లా అటవీశాఖ అధికారి వివేక్



రాయచోటి టౌన్: కోర్టు ఆవరణలో జెండా వందనం చేస్తున్న న్యాయమూర్తులు



సిద్దవటం: జాతీయ పతాకానికి వందనం చేస్తున్న బెటాలియన్ కమాండెంట్ రవిశంకర్



పెనగలూరు: జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ సౌందర్య, జడ్పీటీసీ సభ్యుడు సుబ్బరాయుడు



రామాపురం: జాతీయ జెండాను ఎగరవేసి వందనం చేస్తున్న అధికారులు



నందలూరు: జెండాను ఎగురువేస్తున్న మండల ఉపాధ్యక్షులు అనుదీప్, తుమ్మల భావన



వీరబల్లి: జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎంపీపీ గాలివీటి, ఎంపీడీఓ మల్లేశ్వరి



ఓబులవారిపల్లె: స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ చీర్ల నాగమ్మ, ముక్కా రూపానందరెడ్డి, అధికారులు



సిద్దవటం: మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులు



రాజంపేట రూరల్: శాన్వీ ఇంటర్‌నేషనల్ స్కూల్‌లో ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు



పెనగలూరు: గాంధీనగర్ ఎస్టీ కాలనీ అంగన్‌వాడీ సెంటర్‌లో జాతీయ జెండాలతో చిన్నారులు



సిద్దవటం: ప్రత్యేక వేషధారణలతో సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు



ఒంటిమిట్ట: జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పిస్తున్న మండల తహశీల్దార్ రమణమ్మ, పోలీసులు, సిబ్బంది



పుల్లంపేట: వత్తలూరు సచివాలయంలో జెండా ఎగురవేసి వందనం చేస్తున్న దృశ్యం



సుండుపల్లె: చిన్నగొల్లపల్లి గ్రామ సచివాలయంలో 78వ స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్

కేంద్రం లేబర్ కోడ్‌లను రద్దుచేయాలి

రాయచోటి అర్బన్ : కార్మికుల హక్కులను కాలరాస్తున్న లేబర్‌కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఏఐటీయూసీ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వ సంస్థలలో స్కీం వర్కర్లుగా పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను వెంటనే ఆపాలన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు స్వంత గనులను కేటాయించి పరిశ్రమను ప్రభుత్వమే నిర్వహించాలన్నారు. ఉచితంగా ఇసుకను అందించి కార్మికులకు పనులు కల్పించి భవననిర్మాణ కార్మికులను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో పీఎల్ నరసింహులు, సిద్దిగాళ్ల శ్రీనివాసులు, ఎం.ఎస్.రాయుడు, గాలి చంద్ర, నరసింహులు, సలీంబాషా, వేణుగోపాల్‌రెడ్డి, తిరుమల, సికిందర్, నరసింహ, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే పేదరికం లేని సమాజం

రాజంపేట టౌన్ : విద్యతోనే పేదరికం లేని సమాజం సాధ్యం కాగలదని కెనరా బ్యాంక్ చీఫ్ మేనేజర్ మానేష్ తెలిపారు. స్థానిక కేంద్రీయ విద్యాలయంలోని ఎస్సీ, ఎస్టీ విద్యార్థినులకు సీఎస్ఆర్ యాక్టివిటీ కింద కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విద్యాజ్యోతి స్కాలర్‌షిప్‌కు సంబంధించిన నగదును మానేష్ చేతులమీదుగా గురువారం అందచేశారు. ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థుల ఉన్నత చదువులకు తమ బ్యాంక్ రుణాలను ఇచ్చి ప్రోత్సహిస్తుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆస్తులు కూడపెట్టి ఇవ్వకపోయినా ఉన్నత చదువులు చదివించాలని కోరారు. దవ తరగతి నుంచి ఏడవ తరగతి వరకు మూడు వేల రూపాయిలు, ఎనిమిదవ తరగతి నుంచి పదవ తరగతి వరకు ఐదువేల రూపాయిలను ఒకొక్క తరగతి నుంచి ఒకొక్క విద్యార్థినికి అందచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్ నీరజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రోగ్రెస్ కార్డులు వితరణ

పుల్లంపేట : స్థానిక ఎస్‌బీవీడీ సభా హైస్కూల్‌కు పాఠశాల పూర్వ విద్యార్థి డాక్టర్. సుదర్శన్‌రెడ్డి ప్రోగ్రెస్ కార్డులను వితరణ చేశారు. పాఠశాలలో రెండు వేల మంది విద్యార్థులు ఉండటంతో వారి మార్కులు నమోదుకు అవసరమయ్యే ప్రోగ్రెస్ కార్డులను ఎంఈఓలు, ప్రిన్సిపల్‌కు అందజేశారు. దాతలను కళాశాల సిబ్బంది సత్కరించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు చక్రధర్ రాజు, తిరుమలరావు, దాత తండ్రి నరసారెడ్డి, మండల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాజీ ముఖ్యమంత్రిని కలిసిన గడికోట శ్రీకాంత్‌రెడ్డి



మాజీ సీఎం వైఎస్ జగన్, ఎమ్మెల్సీ బొత్సా సత్యనారాయణలతో గడికోట శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి (జగదాంబసెంటర్): మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆయన నివాసంలో ఎమ్మెల్సీ బొత్సా సత్యనారాయణ, వైఎస్ఆర్‌సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డిలు కలిశారు. రాబోయే రోజుల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రణాళిక, భవిష్యత్తులో కౌన్సిల్‌లో పోషించాల్సిన పాత్రపైన చర్చించారు. అలానే ఏకగ్రీవంగా ఎమ్మెల్సీగా ఎన్నికైన బొత్సాకు శ్రీకాంత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం

పెనగలూరు : మండల కేంద్రమైన పెనగలూరు వేణుగోపాలస్వామి ఆలయం వద్ద స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. ఎస్ఆర్ పురానికి చెందిన ఎనమల భాస్కర్ రావు ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను బత్యాల చెంగల్‌రాయుడు, కస్తూరి విశ్వనాథ నాయుడులు ప్లాంట్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రం

విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ప్రశంసా పత్రాలు అందించారు. రాజంపేటలో సబ్ కలెక్టర్ వైఖోమ్ నదియాదేవి అధికారులకు సేవా పురస్కారాలు ఇచ్చి సత్కరించారు. పురస్కారాలు అందించిన అధికారులను ఆయా శాఖల సిబ్బంది అభినందనలు తెలిపారు.

– సాక్షి, నెట్‌వర్క్



ఓబులవారిపల్లె: ప్రశంసా పత్రం అందుకుంటున్న హెడ్ కానిస్టేబుల్ ఖాదర్ వలీ



ఓబుల్‌రెడ్డి, ఉపాధ్యాయులు | సందీప్‌కుమార్‌రెడ్డి, వ్యవసాయం | ఎం.నరసింహారెడ్డి ఉపాధ్యాయుడు | పీఎస్ఓ లక్ష్మణ్, స్పెషల్ బ్రాంచ్



సారథి, గ్లోబల్ ట్రస్ట్ చైర్మన్ | నారాయణ, రేంజర్ రాజంపేట | పురుషోత్తం, డీపీఆర్‌ఓ | ప్రభాకర్, డీపీఆర్‌ఓ



శివకుమార్, ఫొటో గ్రాఫర్, ఐ.పీఆర్ | ఆర్.పురుషోత్తం రాజు, సీఐ, ఒంటిమిట్ట | కళావతి, ఫారెస్టు రేంజ్ ఆఫీసర్, సిద్దవటం | షేక్ అబ్దుల్ సలీం, సీనియర్ అసిస్టెంట్